



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

DECEMBER-JANUARY 31 - 06, 2023-2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 99 | పేజీలు : 4


## ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మోగిన

# సాంస్కృతిక యువభేరి



**ఘనంగా ప్రారంభమైన 37వ సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్**

**హాజరైన 23 విశ్వవిద్యాలయాలకు చెందిన 800 మంది విద్యార్థులు**

**దక్షిణాది సంస్కృతికి అద్దంపట్టిన కల్చురల్ ర్యాలీ**

**నృత్యం, సంగీతం, సాహిత్యం, నటనలో సత్తా చాటనున్న విద్యార్థులు**




**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక యువభేరి మోగింది. దక్షిణాది కళలను, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే యూత్ ఫెస్టివల్‌కు ఈ ఏడాది ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా నిలిచింది. దీంతో 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) 2023-24 ఏయూ వేదికగా హట్టహసంగా ప్రారంభమైంది. ప్రారంభ వేడుకలో భాగంగా నిర్వహించిన కల్చురల్ ర్యాలీలో ప్రదర్శనలు అంబరాన్ని అంటాయి. దక్షిణ భారతదేశంలోని ఆయా విశ్వవిద్యాలయాలు ఆయా రాష్ట్రాల సాంస్కృతిని, సాంప్రదాయాలను ప్రతిభంభిస్తూ ప్రదర్శనలు చేశాయి. తొలుతా ఈ ర్యాలీని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ టెక్నికల్ అబ్జర్వర్ మనీష్ జంగ్రా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఫెస్ట్ కన్వీనర్ ఆచార్య ఎన్.విజయమోహన్ **తరువాయి 3 లో**

## ఏయూలో ఘనంగా

# నూతన సంవత్సర వేడుకలు



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమతకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా వర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు, బోధనేతర సిబ్బంది పెద్దసంఖ్యలో ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమతకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ కార్యాలయానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, ఆచార్య జి.శశిభూషణరావు, పాలక మండలి సభ్యులు ఆచార్య పి.సునీత, ఆచార్య దుర్గారాణి, అకడమిక్ డీన్ ఆచార్య **తరువాయి 2 లో**

# ఆలుమ్ని కనెక్ట్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో న్యూస్ లెటర్ 'ఆలుమ్ని కనెక్ట్'ని ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏయూలోని ఆ సంస్థ కార్యాలయంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల సమాహారంతో దీనిని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఏయూ అలుమ్ని చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, పూర్వ అద్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ, ఉపాద్యక్షుడు డాక్టర్ కె.కుమార్ రాజా, సంయుక్త కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్, సభ్యులు డాక్టర్ ఎస్.కె.ఈ.అప్పారావు, వగీర తదితరులు పాల్గొన్నారు. దీనిని డిజిటల్ రూపంలో కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు అలుమ్ని చైర్మన్ శంకర రావు తెలిపారు.




# ఏయూలో పటిష్ట బోధన వ్యవస్థ ఉంది

- డిస్టెన్స్ లెర్నింగ్‌పై ఆసక్తి పెరిగింది స్టార్టప్ - రంగంలో ఏయూ మంచి ప్రగతి చూపుతోంది

- ముఖ్యమంత్రి విజనరీ లీడర్ బంగ్లాదేశ్ డిప్యూటి హై కమీషనర్(చెన్నయ్) షెల్లీ సలీహిన్




**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయంల పటిష్టమైన బోధన వ్యవస్థను కలిగి ఉందని బంగ్లాదేశ్ డిప్యూటి హై కమీషనర్ (చెన్నయ్) షెల్లీ సలిహీన్ అన్నారు. మంగళవారం మద్యాహ్నం ఆయన ఏయూను సందర్శించి అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా షెల్లీ మాట్లాడుతూ కోవిడ్ తరువాత డిస్టెన్స్ లెర్నింగ్‌పై ప్రజలకు ఆసక్తి పెరిగిందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగంలో ఏయూ మంచి ప్రగతిని చూపుతోందన్నారు. తాను ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిని కలవడం జరిగిందన్నారు. విజనరీ లీడర్‌గా ముఖ్య మంత్రి నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి విద్య రంగంపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏయూలో బంగ్లాదేశ్ విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భారత్, బంగ్లాదేశ్ దేశాలకు సంబంధించిన సంయుక్త సవాళ్లపై పనిచేసే దిశగా కృషి జరగాలన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం సాధించిన ప్రగతిని ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత వివరించారు. ఏయూలో **తరువాయి 2 లో**

## ఏయూలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

▶▶ మొదటి పేజీ తరువాయి

ఎన్.కిషోర్‌బాబు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ.నాయుడు, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వరరావు, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్.మూర్తి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్ల రామకృష్ణ, ఏయూ స్పోర్ట్స్ డైరెక్టర్ ఆచార్య విజయమోహన్, మహిళ వసతిగృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య పల్లవి, ఏయూ ఉద్యోగుల సహకార సంఘం డైరెక్టర్లు, ఏపి సెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె రాజు, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, డి.ఆర్‌లు, ఏఆర్‌లు, వివిధ సెక్షన్ల సూపరింటెంట్లు, సిబ్బంది, విదేశీ విద్యార్థులు, ఇంజనీరింగ్ కార్యాలయం సిబ్బంది పెద్దసంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌లు అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి చాక్లెట్‌లు పంపిణీ చేశారు.

## దూరవిద్యలో పుస్తకావిష్కరణ




**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు, సంస్కృత అకాడమీ నుంచి బీఎడ్ విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దిన మూడో సెమిస్టర్ జీవశాస్త్ర బోధనాభ్యసన శాస్త్రం-2 పుస్తకాన్ని ఏయూ దూరవిద్య సంచా లకుడు ఆచార్య కె.విశ్వేశ్వరరావు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఆచార్య చంద్రశేఖర్, ఆచార్య సత్య నారాయణ, ఎమిరిటస్ ప్రొఫెసర్ ఆచార్య పర మేశ్వర రావు, పుస్తక రచయితల్లో ఒకరైన డాక్టర్ జయరాం కనకల తదితరులు పాల్గొన్నా రు. పుసక్త సహ రచయిత జయరాం మాట్లాడు తూ వివిధ పోటీ పరీక్షలకు ఈ పుస్తకం ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

## 7న ఉచిత ఆయుర్వేద శిబిరం

**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 7న బీచ్ రోడ్డులోని యోగా విలేజ్లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు కేంద్రం సం చాలకుడు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు.భానుకు మార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పైల్స్, ఫిస్టుల తదితర సమస్య లపై చికిత్స అందించనున్నట్టు పేర్కొన్నారు. కేజీహెచ్ విశ్రాంత సీనియర్ మెడి కల్ అధికారి డాక్టర్ కె.ఈశ్వరరావు స్వయంగా రోగులను పరీక్షించి తగిన చికిత్స విధానాలు సూచిస్తారన్నారు. రోగులు తమ వైద్య పరీక్ష లకు సంబంధించిన రిపోర్టులు తీసుకుని రావాలని సూచించారు. ఇతర వివరాలకు 94401 91673 నంబరులో సంప్రదించాలన్నారు.

## చిన్నారులకు ప్రత్యేక యోగా శిబిరం



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో జనవరి 3 నుంచి జనవరి 12వ తేదీ చిన్నారుల కోసం సాధారణ యోగా, స్థూలకాయ నివారణకు ప్రత్యేక యోగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్. ఆర్.యు భానుకుమార్ తెలిపారు. 8 నుంచి 14 మధ్య వయసున్న చిన్నారులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి కలిగిన వారు 94944 01919, 93980 19922, 99854 56150 సంప్రదించాలని సూచించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు, సాయం త్రం 4 నుంచి 5 గంటల వరకు చిన్నారుల యోగ తరగతులు జరుగుతాయన్నారు.

# ఏయూలో పటిష్ట బోధన వ్యవస్థ ఉంది

▶▶ మొదటి పేజీ తరువాయి

వెయ్యిమందికి పైగా విదేశీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశిస్తున్నారన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి కల్పన చేసే దిశగా కరికులం రూపకల్పన చేసి అందిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో విదేశీవిద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య కె.శ్రీనివాస రావు, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస రావు, ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశిభూషణ రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య దుర్గా రాణి, ఆచార్య




పి.సునీత, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ తరపున బంగ్లాదేశ్ డిప్యూటి హై కమీషనర్‌ని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

# మహిళా విద్యకు ఆధ్యురాలు సావిత్రిభాయి పూలే

**ఏయూ న్యూస్, జనవరి:** మహిళా విద్యకు ఆధ్యురాలిగా సావిత్రిభాయి పూలే నిలుస్తారని ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనలో కార్యక్రమం నిర్వహించారు. ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత పూలమాల వేసి అంజలి ఘటించారు. దేశంలో నేడు మహిళల అభ్యున్నతికి, ప్రగతికి తొలి అడుగు వేయించిన వ్యక్తిగా సావిత్రిభాయి పూలే నిలచిపోతారన్నారు. ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఆమె చేసిన కృషి నిరుపమానమన్నారు. సాంఘీక దురాచారాలకు ఎదురొడ్డి నిలచి పోరాడిన విధానం నేటి తరానికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్



ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ.పల్లవి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.సీతామాణిక్యం, డాక్టర్ పి.ఉష, మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది, వర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహనతోనే మహిళలకు రక్షణ

**ఏయూ న్యూస్, జనవరి:** రాజ్యాంగం కల్పించిన హక్కు లపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నప్పుడే మహిళలకు రక్షణ సాధ్యపడుతుందని ఏయూ ఆర్ట్స్, కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు అన్నారు. మంగళవారం మహారాణిపేట మహిళా అతిథి గృహంలో డాక్టర్ దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం, వుమెన్ గ్రీవెన్స్ సెల్, ఐసీసీ అంతర్గత ఫిర్యాదు కేంద్రం సంయుక్తంగా మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. ముందుగా దుర్గాబాయి దేశ ముఖ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని, తద్వారా మహిళా సాధికారత సాధ్యపడుతుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పోరా టాన్ని నడిపించిన దుర్గాబాయి దేశముఖ్ జీవితం నుంచి స్ఫూర్తిని పొందాలన్నారు. మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ 1987లో ప్రారంభించిన ఈ కేంద్రం మహిళల



ప్రగతికి ఎంతగానో కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటూ ప్రతిభతో రాణించాలన్నారు. దిశ మహిళా పోలీస్ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యు రాలు మాధవి గణపతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోను ఎక్కువ సమయం వెచ్చించకుండా చదువుపై దృష్టిసారించాలన్నారు. ఏయూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ దిశ చట్టం వల్ల మహిళలకు ఉపయోగాలు, సమస్యలు వచ్చిన సందర్భంలో స్పందించే విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్, ఆర్ట్స్ కళాశాలలకు చెందిన పీజీ విద్యార్థులు 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మోగిన
# సాంస్కృతిక యువభేరి

▶▶ మొదటి పేజీ తరువాయి

తదితర ఉన్నతాధికారులతో కలిసి జెండాను ఊపి ప్రారంభించారు.




9వ తేదీ వరకు కొనసాగనున్న ఈ సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి, తెలంగాణ నుంచి 23 విశ్వవిద్యాలయాలకు చెందిన 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. ర్యాలీ ఏయూ పరిపాలనా భవనం నుంచి అమెరికన్ కార్నర్, ఏయూ ఇన్ గేట్, ఏయూ పాఠశాల, బీచ్‌రోడ్డు మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగింది. విద్యార్థులు తమ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంభించేలా కళలను ప్రదర్శిస్తూ ప్రత్యేక వస్త్రధారణలో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగీత వాయిద్యాల ప్రదర్శనతో పాటు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ వద్ద కల్చరల్ ర్యాలీలో పాల్గొన్న విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రదర్శనను న్యాయనిర్ణేతలు వీక్షించారు. అనంతరం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభ వేడుకతో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయూ) , ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సాంస్కృతిక సంబరం లాంఛనంగా ప్రారంభమైంది.



## సమాజ చైతన్యమే... కళలు ఔనిత్యం..

ఈ సందర్బంగా ఏఐయూ అబ్జర్వర్ మనీష్ జంగ్ర మాట్లాడుతూ ఏఐయూ తరపున విద్యార్థులకు స్వాగతం పలికారు. ఏయూ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. దేశంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో ఒక్కటైన ఆంధ్రవిశ్వవిద్మాలయం ఈ 37 సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్‌కు వేదికగా నిలవడం అభినందనీయమన్నారు. ఏయూలో పెస్టివల్ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారన్నారు. ఇందుకు వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు కన్వీనర్ ఆచార్య విజయమోహన్‌కు అభినందనలు తెలిపారు.




నంది అవార్డు గ్రహీత కె.మహేంద్ర చక్రవర్తి మాట్లాడుతూ కల సమాజం కోసం, సమాజ చైతన్య కోసం అన్నారు. ఉన్నత విలువలు కలిగిన సమాచాన్ని చైతన్య పరచడమే కళల ఔనిత్యమన్నారు. ఏయూ పూర్వవిద్యార్థినని చెప్పుకోడానికి ఎప్పుడు తాను గర్విస్తానన్నారు. ప్రతి మనిషిని పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దడానికి కళలు ఉపకరిస్తాయన్నారు. ఏయూలో గతంలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్స్‌లో తాను పాల్గొన్న సందర్భాన్ని వివరించారు.

పెస్ట్ కన్వీనర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ తన నివేదికను వివరించారు. దేశవ్యాప్తంగా 40 విశ్వవిద్యాలయాలు ఈ ఫెస్ట్ నిర్వహణకు దరఖాస్తు చేశాయన్నారు. అయితే ఏఐయూ నిర్వహణ బాధ్యతను ఏయూకు అప్పగించిందన్నారు. యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు నాలుగు వేదికలను సిద్ధంచేయడం జరిగిందన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వందన సమర్పణ చేశారు. ఫెస్ట్ నిర్వహణలో క్రీయాశీలకంగా వ్యవహారించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో ఈ ఐదు రోజుల వేడుక జరగాలన్నారు. ఈ సందర్భంగా తొలిరోజు కార్యక్రమాలతో తీర్చిదిద్దిన ప్రత్యేక సంచికను వేదికపై ఏఐయూ ప్రతినిధులు విడుదల చేసారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య ఎస్.కె భట్టి, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత, ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఆచార్య ఏ.పల్లవి, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య కె.బసవయ్య, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, డాక్టర్ సి.హెచ్.ఏ.ఐ రాజు, ఆచార్య జానకీరాం, ఆచార్య రమేష్ బాబు, వెంకట్ గౌడ, నీలీష్, రాధ, రాజన్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.







# నాలుగు వేదికల్లో... ఐదు కేటగిరిల్లో..










సాంస్కృతిక పోటీల నిర్వహణకు ఏయూలోని నాలుగు వేదికల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక ఏసీ ఆడిటోరియం-1, సాగరిక ఏసీ ఆడిటోరియం-2, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌లలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పిటికే ప్రారంభోత్సవ వేడుక పూర్తికాగా మరో నాలుగు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన పోటీలు జరగనున్నాయి. విజేతలకు ఈ నెల 9వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేయనున్నారు. పోటీలలో పాల్గొనే ప్రతీ విద్యార్థికి సర్టిఫికేట్, మెడల్‌ను ప్రధానం చేస్తారు.

**ఐదు కేటగిరిల్లో పోటీలు..**

**సంగీతంలో..**క్లాసికల్ ఓకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), క్లాసికల్ ఇనుస్ట్రుమెంటల్ సోలో(పెర్కషన్), క్లాసికల్ ఇనుస్ట్రుమెంటల్ సోలో(నాన్ పెర్కషన్), లైట్ ఓకల్ (ఇండియన్), వెస్ట్రన్ ఓకల్ (సోలో), గ్రూప్ సాంగ్(ఇండియన్), గ్రూప్ సాంగ్ (వెస్ట్రన్), ఫోక్ ఆర్కెస్ట్రా, వెస్ట్రర్ ఇనుస్ట్రుమెంటల(సోలో) విభాగాలలో పోటీలు జరుగుతున్నాయి. **నృత్య విభాగంలో..** ఫోక్-ట్రైబల్ డాన్స్, క్లాసికల్ డాన్స్ విభాగాలలో పోటీలు జరుగుతున్నాయి.

**లిటరేచర్‌లో..** క్విజ్, ఎలక్యూషన్, డిబేట్ పోటీలు జరుగుతున్నాయి. **థియేటర్ ఆర్ట్స్‌లో..**వన్ ఏక్ట్ ప్లే, స్కిట్స్, మైమ్, మిమిక్రీ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నారు. **ఫైన్ ఆర్ట్స్‌లో..** స్పాట్ పెయింటింగ్, కొల్లాజ్, పోస్టర్ మేకింగ్, క్లే మోడలింగ్, కార్టూనింగ్, రంగోలీ, స్పాట్ ఫోటోగ్రఫీ, ఇనస్టలేషన్, మెహందీలో పోటీలు జరుగ్గా జరుగుతున్నాయి.







Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422